విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 26, సెప్టెంబర్ 2023

వేతనాలు పెంచమంటే.. అక్రమ అరెస్టు.. నిర్బంధాలా..!

ఇది ప్రజాస్వామ్యమా.. పోలీసు రాజ్యమా.. ఏఐటీయూసీ నిలదీత

డోన్ : పాతబస్టాండ్ కూడలిలో ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ శ్రేణులు

నంద్యాల : మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేతలు

విశాలాంధ్ర-డోన్ : వేతనాలు పెంచమంటే అడిగితే అక్రమ అరెస్టులా... నిర్బంధాలా ఇది ప్రజాస్వామ్యమా? పోలీస్ రాజ్యమా? అని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి. సుంకయ్య ప్రభుత్వ తీరును నిలదీశారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజన వర్కర్స్ వేతనాలు పెంచాలని సోమవారం ఛలో విజయవాడలో కార్మిక సంఘాల నాయకులు వర్కర్స్ ధర్నా చేయడానికి వెళ్లిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, రవీంద్రనాథ్, లలితమ్మ, రమేష్, సుగుణమ్మతో పాటు ఇతర కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సుంకయ్య, ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.వెల్లయ్య, గిరిజన సమాఖ్య జిల్లాకార్యదర్శి మోట రాముడు, సీపీఐ మండల కార్యదర్శులు పులిశేఖర్, వెంకటేష్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్వర్, శీవ్రంగా ఖండిస్తూ డోన్ పాతబస్టాండ్ కూడలిలో ధర్నా చేపట్టారు. అనంతరం సుంకయ్య మాట్లాడుతూ మూడు రోజుల నుండి కార్మిక సంఘాల నాయకులను ఇంటి దగ్గరకు పోలీసులను పంపి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి నోటీస్ ఇచ్చి నిర్బంధించడం సరికాదని, ఇది ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనంగా ఎండగట్టారు. సమస్యలు పరిష్కరించకుండా అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చ జరపకుండా స్కీమ్ వర్కర్స్ వేతనాలు పెంచే ప్రకటన చేయకపోతే ప్రభుత్వ పతనం తథ్యమని హెచ్చరించారు. ధర్నాలో భాస్కర్,శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

నంద్యాల : ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అంగన్వాడీ, మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలపై ఛలో విజయవాడలో ధర్నా చేయడానికి కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు వెళుతుంటే ప్రభుత్వం దుర్మార్గమైన చర్యతో వారిని అరెస్టు చేసి ధర్నాకు వెళ్లకుండా ఆపడం హిట్లర్ పరిపాలనను ప్రతిబింబిస్తుందని ఆరోపించారు. జననేత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇలాంటి అక్రమ అరెస్టులు ఆపకపోతే 2024 ఎన్నికల్లో కార్మికులు ఓటు అనే వజ్రాయుధంతో బుద్ధి చెప్తారని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి.శివబాలకృష్ణ, పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి రవికుమార్, పట్టణ నాయకులు ప్రతాప్, లక్ష్మయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్.. నిర్బంధ పాలన ఇంకెన్నాళ్లు -సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండ అరెస్టులతో ఉద్యమాలను అణచాలను కుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే జగన్ ప్రభుత్వానికి పడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్ లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వారి సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయుల అనుబంధ సంఘాల అంగన్వాడీలు శాంతియుత ఆందోళనకు చేపట్టిందుకు ఛలో విజయవాడ పిలుపులో బయలు దేరితే మహిళలని కూడా చూడకుండా పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయడము దుర్మార్గమైన చర్యన్నారు.ప్రజా ఉద్యమాలను పోలీసులను అడ్డుపెట్టుకొని కొనసాగించాలంటే జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి గుణపాఠం చెప్పేందుకు మహిళాలోకం ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. అక్రమంగా మహిళలను అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, బేషరతుగా వారిని తక్షణమే విడుదల చేయాలన్నారు.

అసిస్టెంట్ ఇంజనీర్‌కు పదోన్నతి

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ : విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా రమేష్ కుమార్ సుదీర్ఘంగా తమ సేవ లందించి,వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొని, వారి హృదయాల్లో పదిలమైన స్థానం పొందడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సోమవారం పదోన్నతిపై డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కర్నూలులో పదవీ బాధ్యతలు చేపట్టిన రమేష్ కుమార్‌కు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగ దారులు తదితరులు అభినందనలు తెలిపారు.

అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

విశాలాంధ్ర - చాగలమర్రి : మేజర్ గ్రామ పంచాయతీ చాగలమర్రి పారిశుద్ధ్య కార్మికురాలు కమలమ్మకు రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎన్నికైంది.రాష్ట్రస్థాయికి అవార్డుకు ఎంపికైన కమలమ్మను విజయవాడలోని పంచాయితీరాజ్ కమీషనరేట్‌లో సోమవారం స్వచ్ఛాంధ్ర రాష్ట్ర సంచాలకులు గంధం చంద్రుడు శాలువతో ఘనంగా సన్మానించి మెమొంటోను,ప్రశంసాపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైన కమలమ్మను సర్పంచ్ తులశమ్మ, ఉపసర్పంచ్ సోహెల్, వార్డు సభ్యులు, ఎంపీడీఓ మహబూబ్ దౌలా,ఈఓఆర్డీ సుదర్శన్ రావు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు అభినందించారు.

సారూ... నా పొలం కబ్జా చేశారు

▶విలేకరులపై దాడి.. కులం పేరుతో దూషణ
▶పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విలేకరులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని మల్యాల గ్రామంలో అధికార పార్టీ వైఎస్ఆర్సీపీ నేతల భూకబ్జాలకు తెర లేపారు. అభం శుభం ఎరుగని వారి అధినాయకుడు పేరు చెప్పుకుంటూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా కబ్జాలు చేయడం అమ్ముకోవడం సొమ్ము చేసుకోవడం వారికి పరిపాటిగా మారింది.. సాగు చేసుకుంటున్నామని వారి సొంత పొలాలకు ఆ రైతులు వెళితే ఆ అమాయక రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి సొంత పొలాలని కబ్జా చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాడు వైఎస్సీపీనాయకుడు. తమ పొలాలను సాగు చేసుకునేందుకు వెళ్లిన రైతులపై దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడుతున్న వట్టిపంచుకనే నాథుడే కరువయ్యారు. ఇదే విషయాన్ని బాధిత రైతు సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్‌కు మొరపెట్టగా పరిశీలించి న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. ఇదే విషయంపై నందికొట్కూరు విలేకరులు ఆ బాధిత రైతు విలేకరుల ఎదుట మొరపెట్టుకుంటే న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన విలేకరుల సైతం విలేకరులను లెక్కచేయకుండా ఆ వైఎస్సీపీ నాయకుడు దాడికి పాల్పడిన సంఘటన మల్యాలలో చోటుచేసుకుంది.

మండల పరిధిలోని శాతనకోట గ్రామానికి చెందిన రైతు లక్కం రామ లచ్చుమ్మకు మల్యాల గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 172లో నాలుగెకరాల పొలం ఉంది. ఆపొలాన్ని 1992లో పట్టాను అప్పటి తహశీల్దార్ మంజూరు చేశారు. సోమవారం రామలచ్చుమ్మ కుమారుడు లక్కం లక్ష్మీనారాయణ ఆ పొలాన్ని సాగు చేసుకునేందుకు వెళ్లగా అప్పటికే మల్యాలకు చెందిన వైఎస్సీపీ నేత జంగాల శ్రీనివాసులు కబ్జా చేసి దౌర్జన్యంగా పొందిన హద్దులు ఏర్పాటు కొరకు జేసీబీతో పనులను చేపట్టారు. మా పొలంలో మీరు ఏవిధంగా జేసీబీతో పనులు చేపడుతున్నారని శాతనకోట గ్రామానికి చెందిన పొలం యజమాని లక్ష్మీనారాయణ పనులను అడ్డుకున్నారు. ఈ సమయంలో నందికొట్కూరు పాత్రికేయులు కథనం కవరేజ్ కొరకు పొలం వద్దకు వెళ్లగా జంగాల శ్రీనివాసులు, సర్పంచ్ భర్త ఎల్ల నాయుడు విలేకరులపై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడారు. న్యూస్ కవరేజ్ కొరకు వచ్చిన పాత్రికేయులపై అసభ్యకరంగా దాడికి పాల్పడి దుర్భాషలాడడం సరైన పద్ధతి కాదని ఎంత చెప్పినా వినకుండా విలేకరులను కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారు. పాత్రికేయులపై దుర్భాషలాడి దాడికి పాల్పడిన జంగాల శ్రీనివాసులుపై కేసు నమోదు చేయాలని నందికొట్కూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్యాల గ్రామంలో వైఎస్సీపీ నేతలు అభం శుభం ఎరుగని పార్టీ నేతలు పేరు చెప్పుకొని గ్రామ నేతలు అక్రమాలకు పాల్పడుతూ వైఎస్సీపీ నేతకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని గ్రామ ప్రజలు, వైఎస్సీపీ నాయకులు ఇలాంటి నాయకులపై చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

స్పందన అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వండి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : స్పందనకు వచ్చే అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలని తహశీల్దార్ విద్యాసాగర్ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో విద్యాసాగర్ మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలోనే కాకుండా ఆయా శాఖలకు వచ్చే అర్జీల పట్ల తక్షణమే పరిష్కారం చూపించేటట్లుగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. స్పందనలో ఎంపీడీవో శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మార్చుకోవాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ప్రభుత్వం పరిపాలన గ్రామ స్థాయికి తీసుకురావాలని ఉద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, కింది స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మాత్రం గ్రామస్థాయిలో ప్రజల నుండి వచ్చే చిన్నపాటి ఫిర్యాదులను కూడా పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారని తహశీల్దార్ రవికుమార్ అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గత రెండు, మూడు నెలల నుండి కనీస అవసరాలు నీరు, విద్యుత్, పారిశుధ్యం, తదితర సమస్యల కోసం కిందిస్థాయి ఉద్యోగులకు చెప్పిన ఫలితం లేదన్నారు. సమస్యల పరిష్కార వేదిక కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 1902 కాల్ సెంటర్కు ప్రజలు ఫోన్లు చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఉద్యోగులు పని చేయడం లేదనే దానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఉద్యోగులు తమ విధుల నక్రమంగా నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. పుచ్చకాయలపల్లె గ్రామ దత్తాత్రేయస్వామి మాన్యం భూమి 772 సర్వే నెంబర్లు 2.74 ఎకరాలు ఆక్రమణకు గురైందని గ్రామానికి చెందిన కాకునూరు నరేష్‌కుమార్‌రెడ్డి తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అధినేతకు మేమున్నామంటూ..నిరాహార దీక్ష

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ అధినేత, చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు నిరసిస్తూ శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారంనాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవంలో అవినీతి మచ్చలేని చంద్రబాబుపై అక్రమకేసు పెట్టడంతో పలు రాష్ట్రాల్లో యువత, ఐటీ ఉద్యోగులు స్వచ్ఛందంగా రోడ్లపైకొచ్చి మద్దతుగా నిలిచారన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్ర పతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. జగన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రిలే నిరాహార దీక్షలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యాగంటిలో వరుణ యాగం

విశాలాంధ్ర - బనగానపల్లె : వర్షాలు కురిసి పంటలు పండి, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల పరిధి లోని యాగంటి దేవస్థానంలో సోమవారం వేదపండితులచే వరుణ యాగం శివపార్వతుల కుజలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ యాగంటి క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శివపార్వతులు భక్తుల కోర్కెలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. యాగంలో ప్రజలు, ఆలయ అధికారులు పాల్గొని శివ పార్వతులకు జలాభి, షేకం చేశారు. కార్యక్రమంలో యాగంటి ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఈవో చంద్రశేఖర్ రెడ్డి, పాతపాటి సర్పంచ్ మహేశ్వరరెడ్డి, దస్తగిరిరెడ్డి, ఆలయ అర్చకులు, పాతపాడు, యాగంటిపల్లె గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

ఆజాదికా అమృత్ మహోత్సవ్

విశాలాంధ్ర - చాగలమర్రి : స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు హెచ్ఎం. విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రామలక్ష్మి, రజిత, సుప్రియ, కృష్ణకుమారి, శాంతకుమారి,వసంత తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ చైర్మన్.. డైరెక్టర్లను తొలగించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఉర్దూ అకాడమీలో కరెంట్ అకౌంట్‌లోని రూ. 38 లక్షలను ఉన్నతాధికారుల ఆమోదం లేకుండానే ఖర్చు చేసిన ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, డైరెక్టర్ అయాజ్ హుస్సేన్ పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి మహబూబ్ బాషా, కో కన్వీనర్ సుహైల్ రాజాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ అకాడమీకి నిధుల కొరత ఉందని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ కేంద్రాలకు సరైన సమయంలో అద్దెలు కూడా చెల్లించని పరిస్థితి ఉందగా అయాజ్ హుస్సేన్ మొన్నటి వరకు చైర్మన్‌గా కొనసాగిన నదీమ్ అహ్మద్ అండతో నిధులను గోల్ మాల్ చేశారని వారు ఆరోపించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ ఆదేశిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఫెడరేషన్ నాయకులు ముల్లా ఖాజా హుస్సేన్, ముల్లా భాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థాన ఈవోగా పెద్దిరాజు

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైల దేవస్థానం నూతన ఈవోగా నియమితులైన డి.పెద్దిరాజు సోమవారం పదవి బాధ్యతలను చేపట్టారు. గత ఈవో లవన్న నుండి నూతనంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. భ్రమరాంబ మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థాన పరిపాలన భవనంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈవో పెద్దిరాజు మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు సేవ చేసుకునే భాగ్యం కలగటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలతో ఆచార సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తామన్నారు. స్వామి అమ్మవార్ల నిత్య కైంకర్యాలకు లోటు లేకుండా సేవ చేయడమే తమ ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. నూతనంగా ఈవోగా బాధ్యతలు చేపట్టిన పెద్దిరాజును పలువురు పుష్పగుచ్ఛాలతో దుశాలవలతో స్వాగతం పలికారు.

బాబుకు మద్దతుగా ఆర్యవైశ్యులు రిలే దీక్షలు

విశాలాంధ్ర-నంద్యాల : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షకు సోమవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున దీక్షలో పాల్గొన్నారు. దీక్షలను మాజీ ఎమ్మెల్యే భూమా ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ జగన్ వ్యవస్థలను మేనేజ్ చేసి ఇంకా బాబును ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యం, కక్షపూరితంగానే బయటికి రాకుండా చేశారని ఆరోపించారు.సుప్రీం కోర్టులో యత్నిస్తున్నారని, బయటికి వస్తారని మరికొంత మంది ఆశాభావంతో ఉన్నారని అందరం బావిస్తున్నామన్నారు. చంద్రబాబు చొరవతోనే కియా, సెల్‌కాన్ కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. తద్వారా లక్షలాది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయంటే చంద్రబాబు కృషితోనే సాధ్యమైందన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకొని పోవాలని తెలిపారు. దీక్షలో ఆర్య వైశ్యసంఘం జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి విజయ్‌కుమార్, భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సముద్రాల సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

నిధి దొరికిందా..?

స్పందించని రెవిన్యూ,రక్షణ శాఖలు

విశాలాంధ్ర-దేవనకొండ : మండల పరిధిలోని కరిడికొండ తిమ్మప్ప స్వామి దేవాలయం వద్ద గుప్త నిధుల కోసం జరిపిన తవ్వకాలలో దుండగులకు నిధి దొరికిందా లేదా అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఈనెల 16వ తేదీ రాత్రి తవ్వకాలు జరిగాయని 22 వ తేదిన విశాలాంధ్ర పత్రికలో కరిడికొండ లో గుప్త నిధుల వేట అనే శీర్షిక ప్రచురితం మైంది. అయినప్పటికీ రక్షణ, రెవిన్యూ శాఖలు స్పందించక పోవడం వెనక మర్మమేమిటని గ్రామస్తులు వాపోతున్నారు. గుట్టుగా నిధిలో పోలీసు, రెవిన్యూ శాఖలకు చెందిన కొంతమంది భాగస్వాములుగా చేర్చి గుట్టురట్టు కాకుండా విషయాన్ని కప్పిపుచ్చినట్లు ప్రచారం వ్యాప్తి చెందింది. కొంతమంది రక్షణశాఖకి చెందిన వ్యక్తులు తెరవెనుక కథ నడిపిస్తున్నట్లు ప్రజలు గుసగుసలు అడుకుమయ్యాయి. మండలంలో శాంతిభద్రతల విషయంలో చాలా వెనుకబడిన్నట్లు తమకు ఏమైనా వస్తుందంటే ముందుటారని లేకపోతే తమకెందుకులే అన్నట్లుగా అధికారులు తయారైనట్లు ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకోవడం జరుగుతుంది. గుప్త నిధుల వెలికితీత విషయం జరిగి తొమ్మిది రోజులు అయిన విషయం ప్రజలలో నానుతున్న ఆయా శాఖలు స్పందించక పోవడం వెనుక మతలబు ఏం టోనని మండ లంలో గుసగుసలు అధికమయ్యాయి. రక్షణ, రెవి న్యూ శాఖలు మొద్దు నిద్ర వీడక పోవడం ఆనుమానాలకి తావి స్తుందని ప్రజలు పేర్కొన్నారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు బహిరంగగానే వివరిని స్టేషన్‌కు కాల్ చేసిచెప్పినా తాము అటువంటి వారి వివరాలు తమకు తెలుపాలని, వారిని వదిలేది లేదని హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎస్ఐ భూపాలుడు వివరణ కోరగా ఈ విషయం మా దృష్టికి రాలేదనడం కోసమెరుపు. విశాలాంధ్రలో కథనం ప్రచురమైనట్లు తెలపగా సిపిఎం పర్యటన, వినాయక నిమజ్జన బందోబస్తుకి వెళ్ళివచ్చినట్లు తెలిపారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

డిస్పూట్ నెంబరు: 46/2023

మెసర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

వి.సువర్ణ మరియు ముగ్గురు ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1) వి.సువర్ణ, భర్త పేరు: వి.రవికుమార్, ఇంటి నెం. హెచ్ఐజీ-33, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని
2) వి.వెంకటేష్, తండ్రి పేరు: వి. శ్రీనివాసులు, ఎంఐజీ-324, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని
3) ఏ.భూపాల్‌రెడ్డి, తండ్రి పేరు: ఏ.ఆర్.వి. సుబ్బారెడ్డి, ఇంటి నెం. 21-92, ఎస్కేడీ కాలనీ, రెండవ రోడ్డు, ఆదోని
4) ఎం/ఎస్ శ్రీ శ్రీరామ కోఆపరేషన్ ప్రొపరేటర్: వి.రవికుమార్, ఇంటి నెం. హెచ్ఐజీ 33, ఏపీహెచ్‌బి కాలనీ ఆదోని.

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.5,87,453/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీవరోక్షమున విచారించి తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు: 49/2023

మెసర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్

వర్సెస్

కె.శంకర్‌రెడ్డి మరియు ఐదుగురు ఇతరులు

అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి ఆరుగురికి నోటీసులు

1) కె.శంకర్‌రెడ్డి, తండ్రిపేరు: కె. శివారెడ్డి, ఇంటి నెం.7/62, పత్రివనపల్లి గ్రామం, ఓబులదేవర చెరువు మండలం, అనంతపూర్ జిల్లా
2) ఎస్.శ్రీనివాసులు యాదవ్, తండ్రి పేరు: ఎస్.బాలానారాయణ, ఇంటి నెం.6/4/141/1, మారుమినగర్, అనంతపూర్
3). టి.సునీల్‌కుమార్, తండ్రి పేరు: టి.కుబాయప్ప, ఇంటి.8/311 జయనగర్ ఎస్ఎం వర్ద్, కళ్యాణదుర్గం, అనంతపురం
4) ఎం.తిమ్మప్ప, తండ్రి పేరు: ఎం. అంజినప్ప, వాటర్‌మెన్ జీఎన్‌డబ్ల్యు బాయ్స్ హాస్టల్, అనంతపురం జిల్లా
5). ఏ. రామాంజినేయులు, తండ్రి పేరు: ఎం.కె. రాయుడు, హెల్త్ అసిస్టెంట్ పబ్లిక్ హెల్త్ సెక్షన్, మున్సిపల్ కార్పోరేషన్, అనంతపురం
6). జె.చిన్నజెన్న, తండ్రి పేరు: జె.చిన్నకుబాయప్ప, ఇంటి నెం. 27/204/1, అంబేద్కర్‌నగర్, అనంతపురం

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 17,11,525/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 6వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీవరోక్షమున విచారించి తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని మంగళవారం గణేష్ నిమజ్జన సందర్భంగా నగరంలో భక్తులు భారీ విగ్రహాలు తరలింపు మార్గాల్లో భద్రతా ప్రమాణాల దృష్ట్యా విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉన్నందువల్ల అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సర ఫరాను నిలిపివేయడం జరుగుతుందని ఆపరేషన్ సర్కిల్ పర్య వేక్షణ ఇంజనీర్ ఉమాపతి సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాల తరలింపు పూర్తి కాగానే విద్యుత్ సరఫరా యథావిధిగా పునరుద్ధరించడం జరుగుతుందని వెల్లడించారు.అందుకు అనుగుణంగా నగర వాసులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఉమాపతి విజ్ఞప్తి చేశారు.

రైతులకు రాయితీ విత్తనాలు

విశాలాంధ్ర - పాములపాడు : ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గోపికృష్ణ తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి వశీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాబిన్ జెస్సీ రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గోపికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రబీ సీజన్‌కు శనగలకు 80 శాతం రాయితీ అందజేస్తుందన్నారు. మొక్కజొన్న, జొన్న, మినుములు 80 శాతం రాయితీపై అంది స్తుందన్నారు. మొక్కజొన్న 45 క్వింటాళ్లు, జొన్న 10 క్వింటాళ్లు, మినుములు 10 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైఎస్పీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : 2024లో జరగనున్న ఎన్నికల్లో ప్రతి మహిళ ఓటుతోనే వైఎస్పీ ప్రభుత్వానికి బుద్ధి చెబు తారని బీసీ ఇందిరా పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మహిళా కార్యకర్తలు బీసీ ఇందిరా ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సామూహిక నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రం అభివృద్ధిని గాలికొదిలేసి, టీడీపీ వారిపై కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం తగదన్నారు.అక్రమాన్ని ఖండించేందుకు ఇతర దేశాల్లోనూ బాబుకి మద్దతు తెలుపుతున్నారని ప్రజాగ్రహానికి నిలువెత్తు నిదర్శనం మరొకటి లేదన్నారు.ఉపసర్పంచ్ బురాను ద్దీన్ సలీమాబీ ఫరీదా బేగం, లక్ష్మీనారాయణమ్మ, శివమ్మ, పట్టణ అధ్యక్షుడు జయరామిరెడ్డి, వెల్లూర్ ఖాదర్, శంకర్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

స్పందనలో వినతిపత్రం అందజేత

బేతంచెర్ల రూరల్ : చంద్రబాబుపై ఆ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించి,విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్‌కు టీడీపీ ఎస్సి సెల్ నాయకులు సోమవారం స్పందనలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగశేషు, ప్రధాన కార్యదర్శి రాజారావు,రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి నాగరాజు అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఎస్సి సెల్ జిల్లా అధికార ప్రతినిధి రుబెన్, తెలుగు యువత ఉపాధ్యక్షులు భాస్కర్, ఎంబాయ్ శివయ్య ,తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో తిరు నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో సోమవారం వేదాంత దేశికుల వారి తిరు నక్షత్రం వేడుకలు పీఠాధిపతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దిగువ అహోబిలం ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల అర్చక బృందం ఉత్సవ మూర్తులైన ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో పాటు వేదాంత దేశికుల వారి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా మఠం వద్దకు రాగానే పీఠాధిపతి వేదాంత దేశికుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అహోబిలేశుడి హుండీ ఆదాయం రూ.37.77 లక్షలు : ఎగువ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. భక్తుల నుండి వచ్చిన కానుకల ద్వారా మొత్తం రూ. 37,77,620 లు లభించిందని ఈవో జీవీఎస్ సంపత్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో అహోబిలం ఓఎస్డీ శివప్రసాద్, ఆలయ సిబ్బంది, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 26, సెప్టెంబర్ 2023

అంగన్వాడీ వర్కర్ల అక్రమ అరెస్టు దారుణం

ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు, సీపీఐ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న తలపెట్టిన ఛలో విజయవాడ ధర్నాను విఫలం చేయడానికి ప్రభుత్వం ఎక్కడికి అక్కడ ఆశావర్కర్లను నిర్బంధించి రైల్వే స్టేషన్, బస్టాండ్, కార్యాలయాలు, గృహాల్లో అక్రమ అరెస్టు చేసి ధర్నా విఫలం చేయడం దారుణమని అంగన్‌వాడి జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ నిర్మలమ్మ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మనోహర్ మాణిక్యం, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకురాలు కామ్రేడ్ రుక్మిణి, రేణుక అధ్యక్షతన కర్నూలు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ గత 48 సంవత్సరాల నుండి గ్రామీణ, పట్టణ, మురికివాడలో నివసించు పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన గర్భిణులు, బాలింతలు, సున్నా నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలకు సేవలు ఉద్దేశాలు నెరవేర్చే దిశలో అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు హెల్పర్లు అతి తక్కువ గౌరవ వేతనంతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యవసర సరుకుల ధరలు డీజిల్ పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ రైల్వే ధరలు, పెంచుతూ వేతనాలు మాత్రం పెంచకపోవడంతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ లకు. గ్రాడ్యుటిని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకురాలు సువర్ణకుమారి, జే.మంజుల, కౌసల్య, ఆనందమ్మ, సిఐటియు నగర కార్యదర్శి సాయి బాబా, డిప్యూటీ సెక్రటరీ రామాంజనేయులు, ఉమాదేవి, షబానా, నల్లన్న, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్లో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ డాక్టర్.జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : గణేష్ నిమజ్జనాన్ని విజయవంతంగా, తేజోవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపు నుండి అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ డాక్టర్.జి.సృజన పేర్కొన్నారు. సోమవారం వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం ఏర్పాట్లను కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మునిసిపల్ కమీషనర్ భార్గవ్ తేజతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత అంతే ప్రతిష్టాత్మకంగా కర్నూలు నగరంలో జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. నిన్నటి వరకు నీటి ఎద్దడి వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందేమో అని అనుకున్నామని, అయితే నిన్న కురిసిన వర్షాల కారణంగా టిబి డ్యామ్ నుండి నీటిని విడుదల చేయడంతో నీటి ప్రవాహం సమస్య కూడా లేదన్నారు. గణేష్ నిమజ్జనంలో భాగంగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని డీఈఓకి ఆదేశాలు జారీచేశామన్నారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 34/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
ఈరన్న మరియు ముగ్గురు ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1) ఈరన్న, తండ్రిపేరు: నరసప్ప, ఇంటి నెం.1/147/7, రాజీవ్‌గాంధీ నగర్, ఆదోని, కర్నూలు జిల్లా
2). ఎస్.శోభారాణి, భర్త పేరు: ఈరన్న, ఇంటి నెం.1/147/7, రాజీవ్‌గాంధీనగర్, ఆదోని, కర్నూలు జిల్లా
3) ఎం. అంజినయ్య, తండ్రిపేరు: ఎం.హనుమన్న, ఇంటి నెం.1/264ఏ, భార్‌పేట్, ఆదోని, కర్నూలు జిల్లా
4). జి.జనార్ధన్, తండ్రిపేరు: జి.శ్రీరాములు, ఇంటి నెం.21/404/36, ఇందిరానగర్, ఆదోని, కర్నూలు జిల్లా

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.3,29,350/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

అక్రమ ఫీజులను నిరసిస్తూ వైస్ ఛాన్సలర్ చాంబర్ ముట్టడి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : డిగ్రీ విద్యార్థులకు వసూలు చేసిన అక్రమంగా వసూలు చేసిన ఫీజులను తిరిగి చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం క్లస్టర్ యూనివర్సిటీ వైఎస్‌చాన్సలర్ చాంబర్‌ను ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యలో ముట్టడించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.సోమన్న ఎస్.సాబీర్ భాషలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలో లేనివిధంగా కర్నూల్‌లోని క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు కొత్త నిబంధనలు తీసుకొచ్చి విద్యార్థుల రక్తాన్ని తాగుతున్నారని ఆరోపించారు. క్లస్టర్ యూనివర్సిటీ వీసీ, రిజిస్టర్లు వారి పెత్తనం కొనసాగించుకోవడం కోసం యూనివర్సిటీలోనే ఫీజులు వసూలు చేస్తా ఉన్నారని ఇది చాలా దుర్మారం అన్నారు. డిప్యూటేషన్ రద్దు అయిన ఇక్కడే ఉన్న రిజిస్టర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రిజిస్టర్ ఇచ్చిన పెస్‌నోట్‌లో క్లస్టర్ యూనివర్సిటీ కట్టడాలలో రాజకీయ నాయకులు కోట్ల రూపా యలు దోచుకున్నారని చెప్పారని, కోట్ల రూపాయల దోచుకున్న ఎమ్మెల్యేలు, ఎంపీలపేర్లు బహిర్గతం చేయాలని కోరారు.
ఆ రాజకీయ నాయకులపై ప్రభుత్వానికి ఎందుకు ఫిర్యాదు చేయలేదన్నారు. ఫీజులు తిరిగి చెల్లిస్తామని వైఎస్‌చాన్సలర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్‌కుమార్, నగర కార్యదర్శి మునిస్వామి, నగర కోశాధికారి అశోక్, నగర నాయకులు రవి, రాజశేఖర్, కళ్యాణ్, శివరాజ్ పాల్గొన్నారు.

హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర– పెద్దకడబూరు : మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పెండింగ్లో ఉన్న హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలంటూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలసి ఆదోని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ లబ్ధిదారులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకుంటున్నారని, బిల్లులిచ్చి ఆదుకోవాలని కోరారు.

వ్య.కా.సం మహాసభల్లో
కోడుమూరు దండు

విశాలాంధ్ర – కోడుమూరు : ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహాసభలు గుంటూరు జిల్లా బాపట్ల పట్టణంలో సోమవారం నుంచి మొదలయ్యాయి. సాగు భూములు, ఉపాధి, సామాజిక న్యాయం సాధన నినాదంతో మూడ్రోజులపాటు నిర్వహించే రాష్ట్ర మహాసభల్లో ప్రధాన ఉపన్యాసకులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, బికెఎంయు ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, వ్య.కా.సం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ హాజరయ్యారు. కూలి దండు, మహా ప్రదర్శనలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి కూలి దండు ర్యాలీ మహాప్రదర్శనలో కోడుమూరు నుంచి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ నేతృత్వంలో బయలుదేరి వెళ్లిన దండు సభ్యులు వ్య.కా.స జిల్లా కార్యదర్శి నబి రసూల్, జిల్లా ఉపాధ్యక్షులు భూపేష్, కోడుమూరు నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్, అధ్యక్షులు డి.ముని స్వామి, ఉపాధ్యక్షులు డి.తిమ్మప్ప, సహాయ కార్యదర్శి కోట కొండ మద్దిలేటి ర్యాలీలో ఏపీ ప్రజా నాట్య మండలి కళాకారుల డబ్బు చప్పుల మధ్య కర్ర సాము విన్యాసాలు చేస్తూ అట్టహాసంగా మహాప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం, కర్నూలు జిల్లా ఫ్లెక్సీని చేత పట్టుకుని నినాదాలు చేశారు.

27న కలెక్టరేట్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : రోజురోజుకు పెరిగిపోతున్న విద్యుత్ ఛార్జీల తగ్గించాలని ఈనెల 27వ తేదీ కలెక్టరేట్ల ఎదుట జరిగే వామపక్ష పార్టీల ధర్నాను జయప్రదం చేయాలని పార్టీ నేతలు కోరారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో వామపక్ష పార్టీ నాయకులు సమావేశం సీపీఐ సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే.జగన్నాథం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్య సిపిఎం జిల్లా నాయకులు రాముడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ సిపిఐ ఎంఎల్ జనశక్తి, ఎస్‌యుసీఐ నాయకులు నాగన్న, సుంకన్న, వెంకట రాముడు మాట్లాడుతూ 2019కి ముందు పాదయాత్ర చేసిన నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తానుఏ అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచనే పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి సర్‌చార్జిలు, సర్దుబాటు చార్జీలు, సర్వీస్ చార్జీల పేరుతో నాలుగున్నర సంవత్సర కాలంలో విపరీతంగా చార్జిలు పెంచి నడ్డి విరిచారన్నారు. స్మార్ట్‌మీటర్ల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోక పోతే గతంలో చంద్రబాబు నాయుడుకి పట్టిన గతే సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా పడుతుందని హెచ్చరించారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 40/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
బి.దినేష్ మరియు 2 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి ముగ్గురికి నోటీసులు

1) బి.దినేష్, తండ్రిపేరు: బి. శ్రీనివాసులు, ఇంటి నెం.1/203/5, విజయనగర్‌కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
2). పి. వెంకటేష్, తండ్రిపేరు: పి.శ్రీనివాసులు, ఇంటి నెం.ఎంఐజీ-324, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
3). బి. ప్రణీత్‌కుమార్, తండ్రిపేరు: బి.శ్రీనివాసులు, ఇంటి నెం.1-203-5, విజయ్‌నగర్‌కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.1,61,979/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 39/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
జేపీ.శ్రీనివాసులు అండ్ కో, బై ఇట్స్ పార్ట్నర్ పి. శ్రీనివాసులు మరియు 2 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1) జేపీ.శ్రీనివాసులు అండ్ కో, బై ఇట్స్ పార్ట్నర్ పి.శ్రీనివాసులు, తండ్రి పేరు: పి. ఆంజనేయ, ఇంటి నెం.ఎంఐజీ-1-324, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
2). ఎం.దామోదర్‌చౌదరి, తండ్రి పేరు: ఎం.రంగన్న, ఇంటిఇ నెం.2/438, పోస్టల్‌కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
3). పి.రామకృష్ణ, తండ్రిపేరు: పి.నెట్టెప్ప, ఇంటి నెం.1/541/1138, రాఘవేంద్ర, కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
4). బి.బ్రహ్మయ్య, తండ్రిపేరు: బి. గౌరప్ప, ఇంటి నెం.1/541/115-3, షేర్‌ఖాన్‌కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.4,47,536/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 188/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
ఈ.రవితేజ మరియు 3 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి ఐదుగురికి నోటీసులు

1) ఈ. రవితేజ, తండ్రిపేరు: ఈ. తిమ్మన్న, ఇంటి నెం. ఎంఐజీ-62, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని,
2) ఈ. సునీత, తండ్రి పేరు: ఈ. తిమ్మన్న, ఇంటి నెం.ఎంఐజీ-62, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని
3) ఈ.వేణుగోపాల్, తండ్రిపేరు: ఈ. తిమ్మన్న, ఇంటి నెం.ఎంఐజీ-62, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని.

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.3,34,300/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 48/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
పి.వెంకటేష్ మరియు 3 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి ఐదుగురికి నోటీసులు

1) పి. వెంకటేష్, తండ్రి పేరు: పి. శ్రీనివాసులు, ఎంఐజీ1-324, ఎపీహెచ్‌బి కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
2). పి.రవికుమార్, తండ్రి పేరు: పి.రామాంజినేయులు, ఇంటి నెం.హెచ్ఐజీ-33, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని, కర్నూలు
3). పి.రామకృష్ణ, తండ్రి పేరు: పి. నెట్టెప్ప, ఇంటి నెం.1-541-1138, రాఘవేంద్ర కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
4). కె.రామస్వామి, తండ్రిపేరు:కె. గోవిందప్ప, ఇంటి నెం.1/77/104, బసాపురం, ఆదోని, కర్నూలు జిల్లా
5). కె.రాఘవేంద్ర, తండ్రిపేరు: కె. బసవరాజు, ఇంటి నెం. ఎంఐజీ-27, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.2,44,605/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 32/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
ఈరన్న మరియు 3 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1) ఈరన్న, తండ్రి పేరు: నరసప్ప, ఇంటి నెం.1/117/7, ఆర్‌జీ నగర్, ఆదోని, కర్నూలు జిల్లా
2) ఎస్.శోభారాణి భర్తపేరు: ఈరన్న, ఇంటి నెం.1/117/7, రాజీవ్‌గాంధీనగర్, కర్నూలు జిల్లా
3). ఏ.నాగలక్ష్మీ, భర్త పేరు: బి.రామచంద్రుడు, ఇంటి నెం. ఎల్ఐజీ-88, ఏపీహెచ్‌బీ కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా
4). జీ.జనార్ధన్, తండ్రి పేరు:జీ. శ్రీరాములు, ఇంటి నెం.21/404/36, ఇందిరానగర్, ఆదోని, కర్నూలు జిల్లా

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.3,09,556/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 258/2014

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
ఈ.లక్ష్మీదేవి మరియు 4 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి ఐదుగురికి నోటీసులు

1) ఈ.లక్ష్మీదేవి, భర్త పేరు: ఈ. శేఖర్, ఇంటి నెం.17/2459, క్రాంతినగర్, ఆదోని, కర్నూలు జిల్లా
2).ఆర్‌సీ.లలితమ్మ, భర్త పేరు: స్వామిదర్, ఇంటి నెం.21/224/8, ఎస్‌కేడీ కాలనీ, జీరో రోడ్, ఆదోని, కర్నూలు జిల్లా
3) టీ.గోవిందరాజులు, భర్త పేరు: టీ.వెంకటేశ్వర్లు, ఇంటి నెం.20/39, కార్వాన్‌పేట, ఆదోని
4). ఎం.జయసుధీషన, భర్త పేరు: ఎం.ఎస్. చంద్రశేఖర్ రావు, ఇంటి నెం.40/493/404/37, విద్యానగర్, కర్నూలు జిల్లా
5). ఈ.శేఖర్, భర్త పేరు: ఈ. ఉచ్చిరప్ప, ఇంటి నెం.17/2459, క్రాంతినగర్, ఆదోని, కర్నూలు జిల్లా

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.3,53,800/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 37/2014

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
బి.ప్రణీత్‌కుమార్ మరియు 4 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి ఐదుగురికి నోటీసులు

1) బి.ప్రణీత్‌కుమార్, తండ్రి పేరు: బి. శ్రీనివాసులు, ఇంటి నెం.1/203/5, విజయనగర్‌కాలనీ, ఆదోని
2) కె.రాఘవేంద్ర, తండ్రి పేరు: కె.బసవరాజు, ఇంటి నెం.ఎంఐజీ-27, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని
3) టి.వినోద్‌కుమార్, తండ్రి పేరు: టి.ఎర్రిస్వామి, ఇంటి నెం.ఎంఐజీ 85, ఏపీహెచ్‌బి కాలనీ, ఆదోని
4). కె. వెంకటేశులు, తండ్రి పేరు: కె.రామస్వామి, ఇంటి నెం.1/77, బీసీ కాలనీ, బసాపురం గ్రామం, ఆదోని
5). కె.సుధాకర్, తండ్రి పేరు: కె.లక్ష్మన్న, ఇంటి నెం.1/77/4 బసాపురం గ్రామం, ఆదోని

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.4,54,085/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 5వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు: 33/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని బ్రాంచి. డిస్ప్యూటెంట్
వర్సెస్
ఈరన్న మరియు 3 ఇతరులు
అపోనెంట్స్
అపోనెంట్స్ 1 నుండి నలుగురికి నోటీసులు

1) ఈరన్న, తండ్రిపేరు: నరసప్ప, ఇంటి నెం.1/147/7, ఆర్‌జీ నగర్, ఆదోని, కర్నూలు జిల్లా
2). ఎస్. శోభారాణి, భర్త పేరు: ఈరన్న, ఇంటి నెం.1/147/7, ఆర్‌జీనగర్, ఆదోని, కర్నూలు జిల్లా
3).ఎం. అంజినయ్య, తండ్రి పేరు: ఎం. హనుమంతు, ఇంటి నెం.1/264/ఏ భార్‌పేట్, ఆదోని, కర్నూలు జిల్లా
4). జీ. జనార్ధన్, తండ్రి పేరు: జీ. శ్రీరాములు, ఇంటి నెం.21/404/36, ఇందిరానగర్, ఆదోని, కర్నూలు జిల్లా

....అపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ.2,44,605/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1నుండి 4వ అపోనెంట్స్ అయిన మీరు 05-10-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీపరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా. 05-10-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.